batukammanews.com

TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

3 సెప్టెంబర్ 2026
గురువారం

## పుష్కర కాలం తరువాత తిరుమలలో ఎసిబి సోదాలు

### డిప్యూటీ ఈవో లోకనాథం ఇంటిపై ఏసీబీ అధికారులు దాడులు

వెబ్ డెస్క్, బతుకమ్మ:తిరుమల తిరుపతి దేవస్థానంలో అవినీతి అధికారులపై ఆదాయానికి మించిన ఆస్తులున్న అధికారుల ఇళ్లపై ఏసీబీ దాడులు ప్రారంభించినట్లు ఉంది ..మొదటి విడతగా బుధవారం డిప్యూటీ ఈవో లోకనాథం ఇంటిపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు.



02

## కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై

# చార్జ్ షీట్ విడుదల చేసిన కేటీఆర్

### రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు




కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైంది. డిసెంబర్ 7న పీడ దినాలు మొదలయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణ భవన్ లో బుధవారం కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఛార్జ్ షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన అని చెప్పి తొండి మాటలు, మొండి చేతులు రాష్ట్రంలో శిఖండి పాలన నడుస్తోందన్నారు. వంద రోజుల గ్యారంటీలకు మంగళం పాడారని, వెయ్యి రోజులు ప్రజలను నిలువెత్తున ముంచారని విమర్శించారు. వెయ్యి రోజుల పాలన కాదని వెయ్యి రోజుల ప్రజా పీడన తెలంగాణకు పట్టిన శనికి నేటితో వెయ్యి దినాలు అన్నారు. అన్ని రంగాల్లో అట్టర్ ఫ్లాప్ అయిన ప్రభుత్వం ఇది అని, వంద రోజుల్లోనే స్వర్గం చేస్తామని అరచేతిలో వైకుంఠం చూపారన్నారు.

–హైదరాబాద్, బతుకమ్మ

07








02

### కేంద్ర రక్షణ మంత్రిని

## ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ -2026కు అహ్వానించిన సీఎం

హైదరబాద్, బతుకమ్మ:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు హాజరు కావాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సులో భాగంగా నిర్వహించే డిఫెన్స్ ఎక్స్‌పో 2026ను ప్రారంభించాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ని కోరారు.

### ప్రజా సమస్యలను తెలుసుకుని..

## వాటి పరిష్కారానికి ప్రజలతో ముఖా ముఖి

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

హైదరబాద్,బతుకమ్మ:ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ సలహదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.



02



సమావేశంలో
పోలీస్ కమిషనర్ సాయిచైతన్య

## గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి

శాంతి కమిటీ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి

02



## పాలంపేటలోని 'గొల్లల గుడి'కి జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తింపు

### భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) అధికారిక ప్రకటన

ములుగు , బతుకమ్మ: తెలంగాణలోని ములుగు జిల్లా, పాలంపేటలో గల 'గొల్లల గుడి'ని జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన జారీచేసింది.

ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ పరిధిలోని భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) జారీ చేసిన 31.08.2026 నాటి ప్రకటన నం.ఎస్.ఒ.4802(ఇ) 'గెజిట్ ఆఫ్ ఇండియా' (ప్రత్యేక సంచిక) పార్ట్- IIలోని సెక్షన్ 3 ఉప సెక్షన్ (ii) కింద ప్రచురితమైంది. "ప్రాచీన కట్టడాలు-పురావస్తు ప్రదేశాలు-అవశేషాల చట్టం-1958" (1958నాటి 24వ చట్టం)లోని

వివరాలు 2 లో

# పాలంపేటలోని 'గొల్లల గుడి'కి జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తింపు



సెక్షన్ 4, ఉప-సెక్షన్ (3) కింద సంక్రమించిన అధికారాల మేరకు 'ఏఎస్ఐ' ఈ ప్రకటన జారీ చేసింది. ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం 'కాకతీయ రుద్రేశ్వర' (రామప్ప) ఆలయానికి నైరుతి దిశలో ఈ 'గొల్లల గుడి' ఉంటుంది. ఇది తూర్పు ముఖంగా గల మండపం, దాని చుట్టూ మూడు గర్భాలయాలతో కూడిన 'త్రికూటాలయం'గా కనిపిస్తుంది. దీని ప్రహరీ శిల్పాలంకృతమై, పైకప్పు అంచు నిర్మాణం, ద్వారబంధాల వద్ద చెక్కిన హంసల వరుసతో, 'సునిశిత రంధ్రాల వల' పనితనంతో ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదిగా అలరారుతోంది. ఈ ప్రధాన గుడికి ముందు వైపున రెండు ప్రత్యేక ఉప ఆలయాలు ఎంతో అందంగా చెక్కిన ద్వారపాలకుల విగ్రహాలతో అలంకృతమై ఉంటాయి. వీటికి ముందు గల అంతరాలయాల అంచులు కూడా చక్కని తెరలతో శోభాయమానంగా కనిపిస్తాయి. ప్రధాన ఆలయ నిర్మాణం ముందు భాగాన మండపం గుండా మధ్యలో గల ప్రధాన మందిరానికి మార్గం ఉంటుంది. దీనికి ఉత్తర, దక్షిణ, పశ్చిమ దిశలలో అంతరాలయాలతో మూడు గర్భాలయాలు కూడా ఉంటాయి. ఆలయ కుడ్యాలపై కనిపించే వివిధ గూళ్లలో విష్ణుమూర్తి, లక్ష్మి, గణేశుడు, మహిషాసురమర్దిని విగ్రహాలు దర్శనమిస్తాయి. జంతువుల ఆకారాలు, పుష్పాలంకరణతో కూడిన ఎత్తయిన వేదికపై ఈ ఆలయం నిర్మితమైంది.

## ప్రజా సమస్యలను తెలుసుకుని..

# వాటి పరిష్కారానికి ప్రజలతో ముఖా ముఖి



బుదవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహిస్తున్న 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, మాజీ ఎంపి సిరిసిల్లా రాజయ్యతో పాల్గొని సామాన్య ప్రజల నుంచి నేరుగా సమస్యలను విన్నారు. వివిధ ప్రాంతాల నుంచి గాంధీ భవన్‌కు వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ సలహాదారు దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను మహమ్మద్ అలీ షబ్బీర్ ఓపికగా విని, సంబంధిత అధికారులు, శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల వద్దకు ప్రభుత్వం వెళ్లడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, వాటికి పరిష్కారం చూపడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ విధానమని తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, కార్మికులు, వృద్ధులు, మైనారిటీలు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం.. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం. ప్రజల సమస్యలను పరిష్కరించడమే మా బాధ్యత. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నాం అని మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు.

# నిరుపేదల గుండెల్లో చెరగని చిరునామా వైఎస్సార్

## ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు



బాన్సువాడ,బతుకమ్మ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో,ముఖ్యంగా నిరుపేదల హృదయాల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. బుధవారం ఢిల్లీలో నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఎంపీ సురేష్‌రెడ్డి, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి బాలరాజు పాల్గొని వైఎస్సార్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని అన్నారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సామాజిక సంక్షేమ రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలిచాయని పేర్కొన్నారు. పేద కుటుంబాల విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేసేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందని బాలరాజు అన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడం, రైతులకు ఉచిత విద్యుత్ అందించడం, జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదలకు గృహ వసతి కల్పించడం, 108 అత్యవసర సేవలను విస్తరించడం వంటి అనేక కార్యక్రమాలు వైఎస్సార్‌ను ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిపాయని తెలిపారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు కేవలం ప్రభుత్వ పథకాలుగా కాకుండా పేదల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకొచ్చిన కార్యక్రమాలుగా నిలిచాయని బాలరాజు పేర్కొన్నారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, బలహీన వర్గాలకు భరోసా కల్పించిన నాయకుడిగా వైఎస్సార్‌ను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. వైఎస్సార్ ఆశయాలు, ప్రజా సంక్షేమ పాలన స్ఫూర్తితో తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని బాలరాజు అన్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో గౌరవంగా ఉందని తెలిపారు. ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి కాసుల బాలరాజు ఘన నివాళులు అర్పించారు.

# కేంద్ర రక్షణ మంత్రిని ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ -2026కు అహ్వానించిన సీఎం



బుధవారం ముఖ్యమంత్రి పలువురు ఎంపీలతో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో భేటీ అయ్యారు. రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సుతో పాటు ప్రతిష్టాత్మక ఎయిర్‌షో, పారిశ్రామిక ప్రదర్శన, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా రక్షణ రంగ పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు పాలొనే డిఫెన్స్ ఎక్స్‌పోకు రక్షణ శాఖ మంత్రి హాజరై మార్గనిర్దేశం చేస్తే, ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే రక్షణ ఎక్స్‌పో-2026కు స్వాగతం పలికేందుకు తమ ప్రభుత్వం ఎదురుచూస్తోందని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రక్షణ ఎక్స్‌పో-2026ను విజయవంతంగా నిర్వహించేందుకు రక్షణ శాఖ సహకరించాలని కేంద్ర మంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఎయిర్‌షో నిర్వహణకు అవసరమైన గగనతల అనుమతులు ఇవ్వడంతో పాటు భారత వైమానిక దళానికి చెందిన విమానాలు, సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలు ప్రదర్శనలో పాల్గొనేలా సహకరించాలని కోరారు. స్టాటిక్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రదర్శనకు కూడా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. సైనిక, నౌకా, వైమానిక దళాలకు చెందిన అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ప్రదర్శనలో ఏర్పాటు చేయాలని, త్రివిధ దళాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. హెచ్‌ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, ఎండీఎల్ తదితర రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు, డిఆర్‌డిఓ ప్రయోగశాలలు రక్షణ ఎక్స్‌పోలో విస్తృతంగా పాల్గొని స్వదేశీ రక్షణ సాంకేతికతను ప్రదర్శించాలని కోరారు. విదేశీ రక్షణ శాఖ ప్రతినిధులు, ద్వైపాక్షిక రక్షణ ప్రతినిధి బృందాలు, అంతర్జాతీయ రక్షణ సంస్థల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించేందుకు కేంద్ర రక్షణ శాఖ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 750 ఎకరాలు భూసేకరణ చేపట్టిందని రాజ్‌నాథ్ సింగ్ కు ముఖ్యమంత్రి వివరించారు. రక్షణ శాఖ కోరినట్లు మొత్తం 1500 ఎకరాలు కోరినందున, మరో 750 ఎకరాలు సేకరించి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి ప్రయోగశాల ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు 416.18 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇప్పటికే ు+××జ అంగీకరించిందని చెప్పారు. ఎకరానికి కాకుండా మొత్తం భూమికి సంవత్సరానికి కేవలం రూ. 1 నామమాత్రపు లీజు అద్దెతో 33 సంవత్సరాల కాలానికి భూమిని కేటాయించనున్నట్లు తెలిపారు. అవసరమైతే దానిని మరో రెండుసార్లు లీజు పొడిగించుకునే అవకాశం ఉందని చెప్పారు. కేంద్ర మంత్రి తో జరిగిన సమావేశంలో రాష్ట్ర శక్తి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేష్ కుమార్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : గణేష్ చవితి పండుగను పురస్కరించుకొని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరై గణేష్ ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై శాంతి కమిటీ సభ్యులు, గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో సమీక్షించారు. ఈ సీపీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన, సోదరభావంతో కూడిన శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ అనేది ప్రజలందరినీ ఐక్యం చేసే కార్యక్రమమని, ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ మత సామరస్యాన్ని కాపాడాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవడంతో పాటు, పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ తెలిపారు. మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్, జనసందోహం నియంత్రణకు నిర్వాహకులు ప్రత్యేకంగా సహకరించాలని తెలిపారు. మండపాల వద్ద డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన శబ్ద పరిమితులు, సమయ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా కూడా నిర్వాహకులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని ముందుగా నిర్ణయించిన మార్గాలు, సమయాలను పాటించాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపులో పాల్గొనే వారు ఎలాంటి రెచ్చగొట్టే నినాదాలు, వివాదాస్పద చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, వదంతులను నమ్మవద్దని, ఏదైనా అనుమానాస్పద సమాచారం లేదా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని అవసరమైన భద్రతా చర్యలు చేపడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా శాంతి కమిటీ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి మత సామరస్యాన్ని, శాంతిభద్రతలను కాపాడుతూ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సార్వజనీక కమిటీ యొక్క సూచనల ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రకాష్ యాదవ్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, నిజామాబాద్ టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్, టౌన్ 1 ఎస్ హెచ్ ఓ రఘుపతి, 4 టౌన్ ఎస్.హెచ్. ఓ సతీష్, నార్త్ సీ.ఐ శ్రీనివాస్, సౌత్ సీఐ సురేష్, ఎస్ఐ, సార్వజని గణేష్ మండలి సభ్యులు,గణేష్ మండలి నిర్వాహకులు, ఆర్గనైజర్లు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పుష్కర కాలం తరువాత

# తిరుమలలో ఎసిబి సోదాలు

ఆయన బంధువుల ఇళ్లపై కూడా అదే సమయంలో దాడులు చేశారు. ఇంట్లో తనిఖీలు నిర్వహించినంత వరకు దోసిళ్లతో బంగారు నగలు ,వెండి వస్తువులు తీయాల్సి వచ్చింది . గోల్డ్ బిస్కెట్లు , బంగారు డాలర్లు ,స్వామివారి సేవకు వాడే వెండి చెంబులు అబ్బో ఒకటి ఏమిటి చిన్న స్వామి వారి ఇంట్లో ఉన్నట్టు ఉన్నాయి. చాలా వరకు టిటిడి లో సంపాదించిన డబ్బుతోనే నగలు చేయించినట్టు ఉన్నారు. తనిఖీలు కొనసాగుతూనే ఉన్నాయి. బంగారం లెక్కించేందుకు కాటా తెప్పించారు. ఈ వ్యవహారం బట్టి చూస్తే అయ్యగారు కోట్లకు పడగలెత్తినట్టున్నారు. సోదాలు కొనసాగుతున్నాయి. ఇంకా బ్యాంకు లాకర్ల తెరిస్తే ఏం బయట పడుతుందో చూడాలి.. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో ఎసిబి దాదాపు పుష్కర కాలం తరువాత ఆదాయానికి మించిన ఆస్థుల వ్యవహారం ఆలయ అధికారుల ఇండ్లలో సోధాలు నిర్వహించడం కలకలం రేపింది.

# నందిపేట్ ఉజ్వల్ హైస్కూల్ లో ఘనంగా జిల్లా స్థాయి యోగాసన పోటీలు

### గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్, మెడల్స్ ప్రధానం

నందిపేట్, బతుకమ్మ : యోగా అసోసియేషన్ ఆఫ్ నిజామాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో నందిపేట్ లోని ఉజ్వల హైస్కూల్లో 17వ నిజామాబాద్ జిల్లా స్థాయి యోగాసన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి దాదాపుగా 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్,?సైనికు వెల్ఫేర్ ఆఫీసర్, టూరిజం డిపార్ట్ మెంట్ ఆఫీసర్ పవన్ కుమార్, ఎస్జీఎఫ్ఐ?జిల్లా కార్యదర్శి, నందిపేట్ గ్రామ సర్పంచ్ ఎర్రం లింగం హాజరయ్యారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా నందిపేట్ సర్పంచ్ ఎర్రం లింగన్న మాట్లాడుతూ నందిపేట్ లో ఇలాంటి ఉన్నత స్థాయి యోగాసనా పోటీలు నిర్వహించడం తో సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలు కూడా నందిపేట్ లో నిర్వహించాలని, అందుకు మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ యోగా సంఘం తరఫున అబ్జర్వర్ గా విచ్చేసిన ఉప్పు రవీందర్, పోతనలు తెలంగాణ యోగా సంఘం నిర్వహించి కార్యకలాపాల గురించి వివరించారు. జిల్లా యువజన క్రీడా అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు యోగా ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడాలో కూడా రాణించాలని సూచించారు. నందిపేట్ మండలంలో క్రీడల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు ప్రభుత్వం తరఫున కృషి చేస్తానని, నందిపేటలో క్రీడా ప్రాంగణం నిర్వహణకు నిధులు మంజూరు చేయడానికి చేరును తీసుకుంటానని హామీ ఇచ్చారు. ట్రస్మా అధ్యక్షులు, ఉజ్వల స్కూల్ కరస్పాండెంట్ జి.అరుణ్ మాట్లాడుతూ జిల్లా స్థాయి యోగా పోటీలు మా పాఠశాలలో నిర్వహించడం గర్వంగా ఉందని, ఇంత మంచి అవకాశాన్ని మాకు కల్పించినందుకు యోగా సంఘానికి రుణపడి ఉంటామని భవిష్యత్తులో ఇలాంటి ఈ కార్యక్రమాని నిర్వహించడానికి మా



వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. యోగా సంఘం అధ్యక్షురాలు డా. ఐశ్వర్య మాట్లాడుతూ తమ సంఘం చేసే పనుల గురించి వివరించారు. యోగా సంఘం ప్రధాన కార్యదర్శి గంగాధర్ ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్, మెడల్స్ అందజేశారు. ఈ పోటీలో గెలుపొందిన మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు.

# అక్రమ పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచిన రైస్ మిల్లులపై దాడులు

### 523 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

నిజామాబాద్, బతుకమ్మ : అక్రమంగా పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచిన మిల్లు పై సివిల్ సప్లై అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. పక్కా సమాచారం మేరకు నవీపేట మండలం అనంతగిరి శివారులో గల ఎస్ఆర్ఎం ట్రేడర్ పై హైదరాబాద్ టాస్క్ ఫోర్స్, సివిల్ సప్లై అధికారులు, నవీపేట పోలీసులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ దాడిలో ఎస్ఆర్ఎం ట్రేడర్స్ లో 523 క్వింటాళ్ల అక్రమంగా నిలువ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నట్లు సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ పవన్ కుమార్ బుధవారం తెలిపారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్



మండలం చించోలి గ్రామంలోని అన్నపూర్ణ ట్రేడర్స్ నుంచి అక్రమంగా అనంతగిరి లోని ఎస్ఆర్ఎం ట్రేడర్స్ లోకి పీడీఎస్?బియ్యాని సరఫరా చేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. ఈ దాడిలో 523 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీన పరుచుకుని,ఒక డీసీఎం వాహనాన్ని సీజ్ చేశారు. ఎస్ఆర్ఎం ట్రేడర్స్ యజమాని శివప్రసాద్, అన్నపూర్ణ మిల్లు యజమాని హరికృష్ణ లపై కేసు నమోదు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్ఆర్ఎం ట్రేడర్స్ లో పీడీఎస్ అక్రమ బియ్యం రవాణా పై ఇప్పటివరకు మూడు కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు. మరో మారు ఇలాంటి చర్యలకు పాల్పడితే పిడియాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ డీసీపీ శేఖర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్ రావు, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ రవి రాథోడ్ పాల్గొన్నారు.

# గోవూర్ గ్రామంలో అమ్మకు అక్షరమాల

నిజామాబాద్ రూరల్, బతుకమ్మ : మోస్రా మండలంలోని గోవూర్ గ్రామంలో 100 రోజుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో, గ్రామంలో గుర్తించిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఈచ్ వన్ టీచ్ ఫైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జడ్పీ సీఈవో సాయాగౌడ్ ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ కనీసం ఐదుగురు నిరక్షరాస్యులకు చదువు నేర్పే విధంగా ఈచ్ వన్ టీచ్ ఫైవ్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే స్నేహ సొసైటీ సౌజన్యంతో కుట్టుశిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అక్షరాస్యతతో పాటు మహిళలు, గ్రామీణ ప్రజలకు నైపుణ్యాభివ-ద్ధి,స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సాయ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపసంచాలకులు వయోజన విద్య పురుషోత్తం, గోవూర్ సర్పంచ్ రవి , లీడ్ బ్యాంక్ మేనేజర్, టాస్ కోఆర్డినేటర్, ఎంపీడీవో, ఎంవఈవో, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మకు అక్షరమాల, నిరక్షరాస్యుల గుర్తింపు నమోదు, లిటరీసీ లర్నింగ్ సెంటర్ ద్వారా అక్షరాస్యత తరగతులు, ఈచ్ వన్ టీచర్ ఫైవ్ కార్యక్రమం అమలుపై అవగాహన కల్పించడం జరిగిదన్నారు. మోస్ర మండలాన్ని 100రోజుల్లో 100 శాతం



అక్షరాస్యత సాధించే మండలంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు, అధికారులు, ఉపాధ్యాయులు, వాలంటీర్లు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# 48వ డివిజన్ ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### మున్సిపల్ కమిషనర్‌కు ఆర్ఎస్‌పి వినతి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ ఎస్ పి) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని 48వ డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ పి జిల్లా కార్యదర్శి కటారి రాములు మాట్లాడుతూ, నిజామాబాద్ నగరంలోని పార్టీ గల్లి పరిధిలోని 48వ వార్డు ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా పిచ్చికుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోందని, గతంలో ఒక చిన్నారిపై పిచ్చికుక్కలు దాడి చేసిన ఘటన జరిగినప్పటికీ మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు శాశ్వత చర్యలు చేపట్టలేదని విమర్శించారు.అదేవిధంగా వార్డులో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని మురుగునీరు నిల్వ ఉండడంతో దోమల బెడద అధికమై ప్రజలు



అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. మంచినీటి పైపులు పగిలిపోవడంతో మురుగునీరు తాగునీటిలో కలుస్తోందని, ఫలితంగా లార్వా, తోకపురుగులు కనిపిస్తూ దుర్వాసనతో కూడిన కలుషిత నీరు సరఫరా అవుతోందని తెలిపారు. దీంతో ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. 48వ వార్డు కౌన్సిలర్ ఎన్నికైన తర్వాత



ఇప్పటివరకు స్థానిక సమస్యల పరిష్కారంపై కనీసం ఒక్కసారి కూడా స్పందించలేదని విమర్శించారు.. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పిట్ల నరేష్, గోపాల్ సింగ్ ఠాగూర్, కాలనీవాసులు బాల ముకుంద్, నవీద్, లావణ్య, సంగీత, సూర్య పాల్, సునీల్, భూలక్ష్మి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని నారాయణ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### డిఐఇఓకు టివియూవిపిర్యాదు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:ఎటువంటి అనుమతులు లేకుండా నడుస్తున్నట్లు నారాయణ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి టివియూవి నాయకులు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టీవీయువీ జిల్లా అధ్యక్షుడు రాంపూర్ అజయ్ మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండానే అడ్మిషన్ లు తీసుకుని తరగతులు నిర్వహిస్తున్న నారాయణ జూనియర్ కళాశాల నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టి, అనుమతులు లేకుండా కళాశాల నిర్వహిస్తున్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అనధికారికంగా నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సుభాష్, సందీప్ పాల్గొన్నారు

# జీజీ కళాశాల ఎన్ సీసీ సెలక్షన్స్‌లో 55 మంది కెడెట్స్ ఎంపిక

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ:నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి సెలక్షన్స్ బుధవారం నిర్వహించారు. 140 మంది విద్యార్థులు పాల్గొనగా పరుగు, ఎత్తు, మెడికల్, రాత పరీక్ష తదితర అంశాలు పరిశీలించగా తుదిగా 55 కెడెట్స్ ఎంపిక అయ్యారు. ఎస్డీ 41, ఎస్. డబ్ల్యూ 14, కాగా రిజర్వులో 06 చొప్పున ఎంపిక చేశారు. 12 వ తెలంగాణ ఎన్ సిసి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ప్రియజిత్ సూర్ ఆదేశాల మేరకు ఆర్మీ ఎన్.సి.సి. అధికారులు జేసివో బల్విందర్ సింగ్, నాయబ్ సుబేదార్ సూది సింగ్, హవల్దార్ శ్రీకాంత్, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఏ.ఎన్.ఓ. లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామి అధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రక్రియలో ఎంపికైన కెడెట్స్ ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. రామ్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. రంగరత్నం, టీయూ ఈసి మెంబర్ దండుస్వామి, ఏ ఓ. రామ్ కిషన్ సూపరిండెంట్ ఉదయ భాస్కర్ అభినందించారు. కళాశాల సీనియర్ ఎన్.సి.సి. కెడెట్స్, నూతన విద్యార్థులు పాల్గొనడం జరిగింది.





# బిఆర్ఎస్‌లో చెరిన కాంగ్రెస్ నాయకులు

లింగంపేట, బతుకమ్మ:లింగంపేట్ మండలం సజ్జనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్,వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. లింగంపేట్ మండలం సజ్జనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పుట్టి పోచయ్య, వార్డు సభ్యులు లక్ష్మినారాయణ, దుర్గయ్య, మంత్రి పోచయ్య, సాయిలు, గోపాల్, రాములు, శ్రీను, బిక్షపతి,శంకర్, రాములు, శ్రీకాంత్, క్రిష్టయ్య, బన్ని, చిన్నప్పగారి గంగారాం, లచయ్యాల గంగారాం వారితో పాటు మరి కొంతమంది బుధవారం ఎల్లారెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం లో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలపై నమ్మకంతోనే తాము బిఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నామని తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం కేవలం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ తోనే అభివృద్ధి సాధ్యమని వారి నాయకత్వం లో నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



### సుప్రీంకోర్టు ఆదేశాల భాగంగా రాష్ట్రంలో జిల్లాలో
# నీట్ ఉద్యమ కేసులను ఎత్తివేయాలి
### పిడిఎస్ యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ .గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్



నిజామాబాద్ సిటి, బతుకమ్మ:నీట్ పేపర్ లీకు కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన ఉద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాలో విద్యార్థి సంఘ నాయకులపై ప్రభుత్వము , పోలీసు వ్యవస్థ తప్పుడు కేసులు మోపిందనీ వాటిని ఎత్తివేయాలని పిడిఎస్ యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ .గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ లు డిమాండ్ చేశారు. నీట్ ఉద్యమం సందర్భంగా దేశ వ్యాప్తంగా నమోదైన ఎఫ్ ఐ ఆర్ లు ఎత్తివేయాలని సుప్రీం కోర్టు సెప్టెంబర్ 01 న ఆదేశాలు జారీ చేసిందని వాటిని వెంటనే అమలు చేస్తూ రాష్ట్రం లో జిల్లా లో పిడిఎస్ యు నాయకులు ,ఇతర విద్యార్థి సంఘాల నాయకులు పై పెట్టిన ఉద్యమ కేసు లు ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యార్థి ఉద్యమానికి దిగివచ్చిందని అలాగే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించిందని, ప్రస్తుతం కేద్ర ప్రభుత్వ ఆదేశాల అనుసారంగానే సుప్రీంకోర్టు ద్వారా నీట్ ఉద్యమంలో భాగంగా జరిగిన విద్యార్థి యువకులపై పెట్టిన కేసులన్నీ ఎత్తివేయాలని ఆదేశాలు వచ్చాయని ఇది ఈ దేశంలో విద్యార్థి పోరాటాలతో సాధించిన పెద్ద విజయం అని వారు పేర్కొన్నారు . అలాగే రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ దేశవ్యాప్తంగా జరిగిన నీట్ ఉద్యమంలో పాల్గొన్న కానీ ఇదే నీట్ పేపర్ లీక్ ఉద్యమం కోసం ఉద్యమించిన విద్యార్థి సంఘ నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం తమ ద్వంద నీతి బయటపడిందని గుర్తు చేశారు ఇకనైనా రాష్ట్రంలో ప్రజాస్వామిక పాలన జరగాలని కోరారు లేనిపక్షంలో రాన్న రోజుల్లో తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

### కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో
# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సాఆర్ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన అభివృద్ధి ఫలాలు ప్రజల మనస్సులో చిర స్థాయిలో ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీ 2004లో అధికారంలోకి రాగానే మొదటగా రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ పైలుపై సంతకం చేసారని, పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశంతో కార్పొరేట్ హాస్పిటల్లో కూడా ఉచిత వైద్యం కొరకు 2 లక్షల పరిమితితో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ రాజశేఖరరెడ్డిదని, నిరుపేద విద్యార్థులు కూడా ఉన్నత విద్య చదివేందుకు ఫీజు రియంబర్స్ మెంట్ ప్రవేశ పెట్టారని, 108,104 పథకాలను తీసుకువచ్చారని గుర్తు చేసారు. అర్హులైన నిరుపేదలకు ఆనాడు 200 రూపాయల పెన్షన్, ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత రాజశేఖరరెడ్డి దేనని,వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హాందాన్?జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కౌడపు శరత్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్, జిల్లా ఎస్టీ అధ్యక్షులు యాదగిరి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్ఛ జిల్లా ఫిషరీస్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్పొరేటర్ ప్రవీణ్ గౌడ్, లవంగ ప్రమోద్, ఖుద్దూస్, బంటు బలరాం, నరేంద్ర సింగ్, కౌడపు రఘు, లింభాద్రి, సుభాష్, రాజ్ గగన్, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.ద

ట

# ఈతవనాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### ఎక్సైజ్ ఎస్హెచ్వో స్వప్న





నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : ఈత చెట్లు గీత కార్మికుల జీవనాధారంగా ఉన్నాయని, వాటి సంఖ్యను పెంచేందుకు మరిన్ని మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని ఈతవనాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎక్సైజ్ ఎస్హెచ్వో స్వప్న పేర్కొన్నారు. బుధవారం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నంబర్. 2 ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ నేతృత్వంలో ఈతవన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ వో స్వప్న ఈత మొక్కలు నాటి, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణకు ఈతవనాలు దోహదపడటంతోపాటు వాటిపై ఆధారపడే గీత కార్మిక కుటుంబాలకు జీవనోపాధిని అందిస్తున్నాయని అన్నారు. ఈత చెట్లను విస్తారంగా పెంచి సంరక్షించడంతో పచ్చదనాన్ని పెంచడమే కాకుండా గీత కార్మికుల సంప్రదాయ వృత్తికి అండగా నిలవచ్చని పేర్కొన్నారు. ఈత చెట్ల పెంపకం, సంరక్షణ ప్రాధాన్యాన్ని వివరించారు. నాటిన మొక్కలను కేవలం కార్యక్రమానికే పరిమితం చేయకుండా అవి ఎదిగే వరకు సంరక్షించాలని సూచించారు. ఇప్పటికే ఉన్న ఈతవనాలను కాపాడటంతోపాటు కొత్త వనాలను అభివృద్ధి చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఈత చెట్లు పచ్చదనాన్ని పెంచడంతోపాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడతాయని, మరోవైపు కల్లు గీత ద్వారా గీత కార్మిక కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని వివరించారు. అందువల్ల ఈతవనాల సంరక్షణను పర్యావరణ పరిరక్షణతోపాటు గీత కార్మికుల జీవనోపాధికి సంబంధించిన అంశంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు.ఈతవనాల పెంపకం, ?సంరక్షణకు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు మల్లేష్, గంగాధర్, మమతతోపాటు కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నంబర్ 2 డైరెక్టర్లు శ్రీహరి గౌడ్, బాలా గౌడ్, గంగాధర్ గౌడ్, దుర్గా గౌడ్ తోపాటు సంఘం సభ్యులు, గీత కార్మికులు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏర్గట్ల లో రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

### నివాళులు అర్పించిన కాంగ్రెస్ కార్యకర్తలు



ఏర్గట్ల, బతుకమ్మ : రైతు బాంధవుడు,పేద ప్రజల పెన్నిధి,దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17 వ వర్ధంతి ని ఏర్గట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ మాట్లాడుతూ
రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి, పేద ప్రజలకు అండగా నిలిచిన మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని నాయకులు కొనియాడారు. రాజీవ్ యువశక్తి,ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలకు పునాది వేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ,2 రూపాయలకు కిలో బియ్యం,విద్యార్థుల పై చదువులకు పీజుల మాపీ వంటి అనేక కార్యక్రమాలతో ప్రజలలో దేవుడుగా నిలిచారని అన్నారు.రైతుల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని గుర్తు చేశారు. 2004 సంవత్సరములో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగముగా ఏర్గట్ల గ్రామానికి వచ్చి మాట్లాడిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు. ఇట్టి సందర్భంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమర్ రహే జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో శివన్నోల్ల శివకుమార్,సోమా దేవరెడ్డి,ఆడెం గంగా ప్రసాద్,కొరుపల్లి లింగారెడ్డి, గడ్డం జీవన్ రెడ్డి,బద్దం లింగారెడ్డి, మూస్కు మోహన్ రెడ్డి,సుదన వేణి శ్రీనివాస్ గౌడ్,షేక్ జాకీర్,బోడ గణేష్,ఏర్గట్ల మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు,మండలంలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుబీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగల వల్ల అంతరాయం కలగకుండా చూడాలి

### విద్యుత్ శాఖ డిఇని కలిసిన బిజేపి కౌన్సిలర్‌లు





కామారెడ్డి టౌన్, బతుకమ్మ:రాబోయే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కామారెడ్డి పట్టణంలో విద్యుత్ తీగల వల్ల అంతరాయం కలగకుండా చూడాలని అవసరం అయిన చోట స్తబాల ఎత్తు పెంచాలని కామారెడ్డి డివిజన్ విద్యుత్ కార్యాలయంలో డివిజన్ ఇంజనీర్ అధికారి నందకుమార్ బీజేపీ కౌన్సిలర్ల బృందం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి వినాయక చవితి సందర్భంగా అంగరంగ వైభవంగా జరిగిన జరుపుకుంటున్న వినాయక చవితి ఉత్సవాలలో పట్టణంలోని పుర విధుల్లో, గల్లిల్లో విద్యుత్ తీగల వల్ల మండపాల నిర్మాణంలో ఇబ్బందులు ఎదురు కాకుండా స్తంభాల ఎత్తు పెంచి విద్యుత్ఘాతం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలో శోభా యాత్ర జరిగే సందర్భంగా విద్యుత్ తీగలు తగలకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేశామని అన్నారు. వినాయక మండపాల నిర్వాహకులు కూడా పోలీసు శాఖ వారికి, విద్యుత్ శాఖ వారికి, మున్సిపల్ అధికారులకు సహకరించి ఉత్సవాలని వైభవంగా జరుపుకోవాలని అన్నారు

# బీఆర్ఎస్,బీజేపీ నాయకులకు కౌంటర్ ఇచ్చిన టిఆర్ఎస్ నాయకులు



ఇందూర్, బతుకమ్మ: నిజామాబాద్ పాంచజన్య సంకల్ప సభలో కవిత తనకు జరిగిన అన్యాయాన్ని గురించి, నిజామాబాద్ మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు చేసిన అవినీతిని, వారు తనకు చేసిన మోసాన్ని ఎండగట్టడంతో వారికి ఏం మాట్లాడాలో తెలియక తికమక పడుతున్నారని తెలంగాణ రక్షణ సేన నాయకులు విమర్శించారు. బుధవారం టిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో టీఆర్ఎస్ ఆర్మూర్ నియోజకవర్గం అధ్యక్షులు మంతెన నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంత్ రెడ్డి మొదటి సారి ఎలక్షన్ లో గెలిచాక మా కవితక్క దగ్గరకి వచ్చి అక్క మీరు మాకోసం చాలా కష్టపడ్డారని నీవు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కాళ్ళు మొక్కిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. నీ తీరు అందితే కాళు ్ళ లేకుంటే జుట్టు పట్టే రకంగా ఉందని, ఈ రోజు నువు బాల్కొండ లో ఏమి అవినీతి చేస్తున్నావో ప్రజలకు తెలియదనుకుంటున్నావా అని అన్నారు. బట్టపూర్ క్వారీ లో ఎన్ని అక్రమాలు చేస్తున్నావో నీ అవినీతి చిట్టా అంత ఉందని, అమాయక యువకుల మీద కేసులు పెట్టి వారి జీవితాలను నాశనం చేసిన చరిత్ర నీదన్నారు. నీవు మంత్రి గా ఉన్నప్పుడు ఎలా వ్యవహరించావో ప్రజలందరికీ తెలుసునని, నీ పతనం మొన్ననే అయిపోతుండే ఏదో లక్కీగా గెలిచి బయట పడ్డావ్ అని, ఇంకోసారి మా నాయకూరాలి మీద కానీ,మీ అనుచరులు కానీ అనుచితంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లా నాయకులు దొంత ప్రవీణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ లో ఉన్నప్పుడు అక్క తో సన్నిహితంగా ఉండి పనులు చేసుకున్న నీకు గతం మర్చిపోయావా షకీల్ అన్నారు. ఇప్పటికైనా మా నాయకురాలి మీద మాట్లాడం బంద్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న బాధల మీద మీ దృష్టి పెట్టండని హితువు పలికారు. జిల్లా నాయకురాలు విజయ లక్ష్మి మాట్లాడుతూ అభివృద్ధి చేయడం చేతాగని ఎంపీ ఎవరన్న ఉన్నారంటే అది ధర్మపురి అరవింద్ అన్నారు. ఎన్ని ఏండ్లు గడుస్తున్నా మాధవనగర్ బ్రిడ్జి పూర్తి చేయడానికి నీకు చేత అయితలేదు కానీ నిజామాబాద్ అభివృద్ధి గురించి మాట్లాడితే, అభివృద్ధి చేతాగాదని ఈ రోజు మహిళా నాయకురాలు తో పెట్టించిన ప్రెస్ మీట్ తేట తెల్లం అయిపోయిందని అన్నారు. జిల్లా నాయకులు నరేష్ మాట్లాడుతూ మా నాయకురాలు జిల్లా కు పార్టీ స్థాపించి మొదటీ సారి గా విచ్చేసినందుకే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కు దడ పుట్టిందన్నారు. బాజిరెడ్డి ఏమ్ మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం అవుతలేదన్నారు. అయ్యా బాజిరెడ్డి మా కవితక్క మీరు ఏమీ అభివృద్ధి చేశారో ఎండగట్టింది. . దానికే మీరు ఆగం అయిపోయి ప్రశాంత్ రెడ్డి చెప్పితే ప్రెస్ మీట్ పెట్టి ఏమి మాట్లాడాలో తెల్వక మాట్లాడుతున్నారన్నారు. షోకాజ్ నోటీస్ ఇచ్చారా సస్పెండ్ లెటర్ ఇచ్చారా తెలుసుకొని మాట్లాడండి అన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన
# తెలంగాణ ప్రజలకు చీకటి రోజులుగా మిగిలిపోయింది

### బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి

ఇందూర్, బతుకమ్మ:కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలన తెలంగాణ ప్రజలకు చీకటి రోజులుగా మిగిలిపోయిం దని బీజేపీ జిల్లా అధ్యక్షులు కులాచారి దినేష్ అన్నారు. ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్క హామీని ఒక్కొక్కటిగా పక్కన పెడుతూ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా నిజామాబాద్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోం దని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే ఇలాంటి సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.వైద్య రంగంలో కూడా ప్రజలకు సరైన భరోసా లేకుండా పోయిందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన సదుపాయాలు, సిబ్బంది, మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని అన్నారు. సాగునీటి విషయంలో ఇందూరు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందని దినేష్ కులాచారి అన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యవసాయా ధారిత జిల్లా అని తెలిసినా రైతులకు అవసరమైన సాగునీటి ప్రాజెక్టులు, కాలువల అభివృద్ధి, పెండింగ్ పనులపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. "ఇందూరుపై సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకింత కక్ష?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రకటిస్తున్న ప్రభుత్వం ఇందూరు విషయంలో మాత్రం ఎందుకు వివక్ష చూపుతోందని నిలదీశారు. నిజామాబాద్ జిల్లాకు ఎంతోకాలంగా ఉన్న ఎయిర్‌పోర్ట్ డిమాండ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. జిల్లాకు చెందిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఇందూరు ఎయిర్‌పోర్ట్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి సమయం లేదా? అని ప్రశ్నించారు. ఎయిర్‌పోర్ట్ వస్తే నిజామాబాద్ జిల్లాలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉన్నా.. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని నిలదీశారు. ప్రజల సమస్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సమయం




లేకపోయినా.. ఇటుక బట్టీలు, ఇసుక, మొరం కుప్పల విషయంలో మాత్రం ఆసక్తి చూపుతున్నారనే విమర్శలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయని దినేష్ కులాచారి అన్నారు. ప్రజలకు సేవ చేయడానికి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ముందుగా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి.. ప్రజల తీర్పు తప్పదు." అని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతన్ కార్ లక్ష్మీనారాయణ, నగ్గొల్ల లక్ష్మీనారాయణ, బద్దం కిషన్, బొబ్బిలి వేణు గోపాల్, చింత శ్రీనివాస్ రెడ్డి, ఓం సింగ్ నాయక్, పురుషోత్తం, అమంద్ విజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

### చిత్రపటానికి పూలమాల వేసిన కాసుల రోహిత్.



బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడలో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని బాన్సువాడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు కాసుల రోహిత్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాసుల రోహిత్ మాట్లాడుతూ.. వైఎస్సార్ పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు చరిత్రలో చెరగని ముద్ర వేశాయని అన్నారు. ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలతో ప్రజా సంక్షేమ పాలనకు వైఎస్సార్ నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని కొనియాడారు.వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. వైఎస్సార్ చూపిన మార్గంలో ప్రజలకు సేవ చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహ్మద్ ఖాలెక్, నార్ల నందకిశోర్, అశోక్ రెడ్డి, మట్ట సాయిలు, షేక్ అజీమ్, అఫ్రోజ్, షహాబ్‌తో పాటు కాంగ్రెస్ పట్టణ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

# జీకే తండాలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



ఇందల్వాయి ,బతుకమ్మ ఇందల్వాయి మండలంలోని జీకే తండాలో సర్పంచ్ శిరీష మైపాల్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క లబ్ధిదారునికి నష్టం జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డు అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష మహిపాల్ నాయక్ స్పష్టం చేశారు, గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ ఒక్క నూతన రేషన్ కార్డు కానీ నూతనంగా పుట్టినటువంటి పిల్లల పేర్లను కానీ చేర్చిన దాఖలు లేవని ఈ సందర్భంగా గుర్తు చేశారు, అలాంటిది టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై లేనిపోని అపోహలను సృష్టిస్తూ అనవసరమైన ఆరోపణలు చేయడం మానుకోవలన్నారు, కాంగ్రెస్ పార్టీ విమర్శించే నైతిక హక్కు టిఆర్ఎస్, బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలకు లేదని హితవు పలికారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైపాల్ నాయక్ తో పాటు నాయకులు ఉప సర్పంచ్ రజిత సుధర్, వాడు సభ్యులు ఆకాష్, మాజీ ఎంపీటీసీ జమున పరశురాం, జిపిఓ రవి, పంచాయతీ కార్యదర్శి మహేష్, రామచందర్, నరేష్, ప్రభు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు కల్వర్టును ఢీకొన్న కారు..

### – ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : అక్బర్ నగర్ గ్రామం వద్ద ఓ కారు కల్వర్టును ఢీకొన్న ఘటన బుధవారం రుద్రూర్ మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వర్ని నుంచి రుద్రూర్ వైపు వస్తున్న ు+09దీూ6462 అనే నెంబర్ గల కారు రుద్రూర్ మండలం అక్బర్ నగర్ గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ సమీపంలో అదుపుతప్పి కల్వర్టును ఢీ కొట్టింది. కారులో రుద్రూర్ గ్రామానికి చెందిన వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అంబులెన్సులో ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.



# కామారెడ్డి మారథాన్ విజేతకు జిల్లా ఎస్పీ అభినందన

కామారెడ్డి, బతుకమ్మ : హైదరాబాద్‌లో నిర్వహించిన 42 కిలోమీటర్ల మారథాన్‌లో కామారెడ్డి జిల్లా తరఫున పాల్గొని పథకం సాధించిన 46వ వార్డు కౌన్సిలర్ గెరిగంటి లక్ష్మినారాయణను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ,?డీఎస్పీలను లక్ష్మినారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. మారథాన్‌లో ప్రతిభ కనబరిచినందుకు లక్ష్మీనారాయణను ఎస్పీ శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. యువత క్రీడలు, ఆరోగ్యకరమైన జీవనశైలిపై దృష్టి సారించాలని సూచించారు.





# పుట్టినరోజు వేడుకలకు కొత్త అర్థం

### ట్రాఫిక్ సిబ్బందికి స్వెట్టర్లు పంపిణీ




నిజామాబాద్ క్రైం, బతుకమ్మ::పుట్టినరోజు వేడుకలను వినూత్నంగా నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న చిన్నారి సంధి అద్విక పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. బెన్నీ, మౌనిక దంపతుల ముద్దుల కూతురు సంధి అద్విక తన ఆరో పుట్టినరోజు సందర్భంగా తాను దాచుకున్న డబ్బులతో గతంలో 65 హెల్మెట్లను కొనుగోలు చేసి వాహనదారులకు పంపిణీ చేసింది. అదేవిధంగా రెండు కిలోమీటర్ల పరుగుపందెంలో విజేతలుగా నిలిచిన వారికి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సమక్షంలో మరో 10 హెల్మెట్లను అందజేసింది. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో చిన్న వయసులోనే అద్విక చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసలు అందుకుంటున్నాయి. ఈ క్రమంలో తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 90 మంది ట్రాఫిక్ సిబ్బందికి స్వెట్టర్లు, పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకు 'అద్విక స్వెట్టర్ లు' అందజేసింది. చలికాలంలో విధులు నిర్వహించే ట్రాఫిక్ సిబ్బందికి స్వెట్టర్లు అందించడం ద్వారా వారి పట్ల తన అభిమానాన్ని, గౌరవాన్ని చాటుకుంది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, చిన్న వయసులోనే తన పుట్టినరోజును ఇతరులకు ఉపయోగపడే విధంగా జరుపుకోవడం అద్వికలోని సేవాభావానికి నిదర్శనమని అన్నారు.




# న్యూ ఎస్ఆర్ఎస్ వినియోగంపై సమగ్ర శిక్షణ



బాన్సువాడ, బతుకమ్మ : ఇంటర్మీడియట్ విద్యలో నూతన సాంకేతిక విధానాల వినియోగాన్ని పెంపొందించే దిశగా న్యూ ఎస్ఆర్ఎస్ సిస్టంపై ప్రభుత్వ జూనియర్ కళాశాలల సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ సెల్ సూచనల మేరకు కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం మార్గదర్శకత్వంలో బుధవారం జూమ్ మీటింగ్ ద్వారా ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. నూతన ఎస్ఆర్ఎస్ సిస్టం విధానం, దాని వినియోగం, సంబంధిత ప్రక్రియలపై జిల్లా రిసోర్స్ పర్సన్స్ సయ్యద్ అబ్దుల్ రజాక్ (సీనియర్ అసిస్టెంట్), వజాహత్ అలీ (జూనియర్ లెక్చరర్) సిబ్బందికి సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం మాట్లాడుతూ నూతన వ్యవస్థను సిబ్బంది సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.విద్యా పరిపాలనలో సాంకేతికతను మరింత సమర్థంగా ఉపయోగించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.

## నేడు విద్యుత్ సరపరాలో అంతరాయం




నిజామాబాద్ సిటి, బతుకమ్మ:జిల్లా కేంద్రంలోని బోర్గాం 132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రం నుండి వెళ్తున్న 33 కెవి లైన్లు కింద 1.2 మెగావాట్ సోలార్ ఆర్య నగర్ పనులు చేపడుతున్నందు వలన గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నిజామాబాద్ సర్కిల్ ఆపరేషన్స్ ఎస్ ఈ పివి రాజేశ్వరరావు తెలిపారు. 33కేవి లైన్లు షిఫ్టింగ్ పనుల , అత్యవసర మెయింటెనెన్స్ కారణంగా నిజామాబాద్ నగరంలోని ఆర్య నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని తిలక్ గార్డెన్, దుబ్బ, వినాయక నగర్, మిర్చి కాంపౌండ్ ఏరియాలలో కరేంట్ సరఫరా ఉండదన్నారు. మోపాల్ మండల పరిధిలో ఠాణా కుర్దు, ముదక్ పల్లి, మంచిప్ప, సిర్పూర్ ,బాడ్సి గ్రామాలలో, నిజామాబాద్ రూరల్ మండలంలోని కొత్తపేట్, మల్లారం లో విద్యుత్ సరఫరా లో ఆంతరాయం కలుగుతుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని విద్యుత్ శాఖ ఎస్ఇ తెలిపారు.

## తోర్తిలో మరణించిన యువకుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



బతుకమ్మ,ఏర్గట్ల;మండలం తోర్తి గ్రామంలో బతుకుదెరువు కోసం వలస వచ్చి డ్రైవర్‌గా పనిచేస్తున్న అశన్న కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది.అశన్న భార్య కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆమె యొక్క కుమారుడు డ్రైవర్‌గా పనిచేస్తూ ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అయితే అశన్న కుమారుడు అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.ఈ విషయం తెలుసుకున్న తోర్తి గ్రామానికి చెందిన కొందరు యువకులు మానవతా దృక్పథంతో స్పందించి,దాతల సహకారంతో అశన్న కుటుంబానికి రూ.14,000/వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ,ఆపదలో ఉన్న పేద కుటుంబానికి తమ వంతు సహాయం చేయడం తమబాధ్యతగా భావించామని తెలిపారు. ఇట్టి సందర్భంలో ఆశన్న కుటుంబ సభ్యులు మాట్లాడుతూకష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన తోర్తి గ్రామ యువకులకు,అలాగే దాతలకు అశన్న కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## లోకోస్ ప్రొఫైల్ ఎంట్రీ, ఈకేవైసీ పూర్తి చేయాలి



మద్నూర్, బతుకమ్మ : మద్నూర్ మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం జుక్కల్, మద్నూర్ మండలాల గ్రామ సంఘం సహాయకులు, సీసీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఐకేపీ అధికారి నూకల శ్రీనివాస్ పాల్గొని మహిళా సంఘాల్లో లోకోస్ ప్రొఫైల్ ఎంట్రీ, ఈకేవైసీ పై అవగాహన కల్పించారు. ఇకనుండి ప్రతి సంఘంలోని సభ్యుల వివరాలను లోకోస్ యాప్ లో ఎంట్రీ చేసి ఈకేవైసీ చేయాలన్నారు. దీనివల్ల పారదర్శకత పెరిగి నాణ్యమైన అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 15లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు జగదీష్ కుమార్, వందేమాతరం, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.



# జిల్లా జ్యూడిషియరి సిగలో మరో రెండు ఆణిముత్యాలు

### 12న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కు మునుపటిలాగే చేయూతనందించండి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మీ

### నూతన సీనియర్ సివిల్ జడ్జిలకు ఘన స్వాగతం పలికిన "బార్ "

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా జ్యూడిషియరి సిగలో మరో రెండు ఆణిముత్యా లు చేరడంతో మరింత శోభాయామానంగా పనివిధానాలు సంతరించు కుంటాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవిఎన్ భారత లక్ష్మీ అన్నారు.జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శిగా సీనియర్ సివిల్ జడ్జి ముద్దసాని నీలిమ రెడ్డి,నిజామాబాద్ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జిగా అజయ్ ఉల్లం, అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా చైతన్య అంగరి లు పదవి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ జిల్లాకోర్టు సముదాయంలోని బార్ సమావేశపు హాల్ లో నిర్వహించిన స్వాగత కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ముత్యాల వంటి ముగ్గురు యువ న్యాయమూర్తులు న్యాయస్థానాల విధులలో చేరడం మూలంగా స్పీడి జస్టిస్ కు అవకాశలెక్కువ అని ఆమె అభివర్ణించారు. న్యాయధికారులకు వెన్నుదన్నుగా నిలిచి న్యాయవివాదాలను పరిష్కరింపజేసుకోవడంలో న్యాయవాదులు ముందుండాలని పేర్కొన్నారు.రామాయణాన్ని పెద్దలు మూడు మాటల్లో చెప్పినట్లు "కట్టే కొట్టె తెచ్చే "అనే తీరుగా "సన్నద్ధమవుదాం,సర్దిచెబుదాం, సామారస్యంగా పరిష్కరింప చేద్దాం "అనే ఆలోచనతో సెప్టెంబర్ 12 న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ కు మునుపటి మాదిరిగానే ముందు వరుసలో నిలబడి సహాయ సహాకారాలు అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ కు మంచిపేరు ఉన్నదని దానిని ద్విగ్విణీకృతం చేసుకోవాలని అన్నారు.న్యాయమూర్తులు న్యాయవాదులు కలిసి కట్టుగా పనిచేస్తే కోర్టుల పైళ్ల కట్టలు కరగడం తేలికేనని జిల్లాజడ్జి భారత లక్ష్మీ తెలిపారు.గతంలో విజయాల బాటలో విజయవంతమైన జాతీయ లోక్ అదాలత్ ల విషయాన్ని ఎరుకజేస్తూ అదే బాటలోనే నడిచి విజయాలు మాకు "నల్లేరుపై నడకేనని " నిరూపించిండాని సెప్టెంబర్ 12 కు సన్నద్ధమవుదామని ఆమె అన్నారు.బార్ ఉపాధ్యక్షుడు ఆవుల నారాయణ రావు మాట్లాడుతూ జిల్లాకోర్టు సముదాయంలోని వివిధ కోర్టులలో న్యాయమూర్తు లుగా విధులు నిర్వహించిన వారిని కుటుంబ సభ్యులవలె ఆదరించిన వారసత్వం నిజామాబాద్ బార్ అసోసియేషన్ సొంతమని ఆ వారసత్వ పరంపరను కొనసాగిసాగి స్తామని తెలిపారు. బార్ ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులుగా న్యాయమూర్తులను గౌరవించి గౌరవప్రదంగా చూసుకోవడంలో ముందు వరుసలో ఉన్నామని, ఉంటామని అన్నారు.సీనియర్ సివిల్ జడ్జిలు చైతన్య, నీలిమ,అజయ్ లకు నిజామాబాద్ బార్ అసోసియేషన్ తరపున ఉపాధ్యక్షుడు ఆవుల నారాయణ రావు, ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి తమ సహచర కార్యవర్గ సభ్యులు గణేష్, పుణ్యారాజ్, మానస, ఝాన్సిరాణి లతో కలిసి పూలగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జడ్జిలు చైతన్య, నీలిమ, అజయ్ లు మాట్లాడుతూ నిజామాబాద్ బార్ అసోసియేషన్ పేరు మంచితనానికి మారుపేరుగా విన్నామని ఆ మంచితనం మేముండే పదవి కాలంలో కురుస్తూనే ఉండాలని ఆశిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో అదనపు జిల్లాజడ్జిలు సుగాలి నారాయణ, దారావత్ దుర్గా ప్రసాద్, క్షత్రి ఉషా కిరణ్, జూనియర్ సివిల్ జడ్జి వడ్డి హరి కుమార్ న్యాయవాదులు పాల్గొన్నారు






# నిజాంసాగర్ నుంచి సాగునీటి విడుదల

### రైతులు పొదుపుగా నీటిని వినియోగించాలి

### 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు రైతుల పంటలను కాపాడేందుకు చర్యలు

### ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి





బాన్సువాడ, బతుకమ్మ : వానాకాలం పంటల సాగు కోసం నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుంచి బుధవారం సాగునీటిని విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కలిసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. 2026 వర్షాకాలంలో ఎల్‌నినో ప్రభావంతో జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల్లో రాష్ట్రంలో సుమారు 36 శాతం వర్షపాతం లోటు నమోదైనప్పటికీ, నిజాంసాగర్ క్యాచ్‌మెంట్ ప్రాంతంలో కురిసిన వర్షాలతో ప్రాజెక్టులో నీటి నిల్వలు పెరిగాయని తెలిపారు. ప్రస్తుతం నిజాంసాగర్‌లో సుమారు 13.3 టీఎంసీల నీరు అందుబాటులో ఉందన్నారు.రాష్ట్రంలోని ప్రాజెక్టుల నీటి నిల్వలపై ప్రభుత్వం నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నిజాంసాగర్ కింద ఉన్న ఆయకట్టు రైతుల పంటలను కాపాడేందుకు నీటిని సద్వినియోగంగా పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. చీఫ్ ఇంజనీర్ల కమిటీ, ఇంజనీరింగ్ అధికారుల సిఫార్సుల మేరకు నీటి విడుదలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు.

. . . 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు

నిజాంసాగర్ కింద సుమారు 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని పోచారం తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా ప్రణాళికా బద్ధంగా వినియోగిస్తూ రైతుల పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మొదట 15 రోజుల పాటు నీటిని విడుదల చేసి, అనంతరం పరిస్థితిని బట్టి వారం లేదా పది రోజుల విరామం ఇచ్చి, మళ్లీ నీటిని విడుదల చేస్తూ చివరి పంట వరకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

. . . రైతులు సహకరించాలి...

ప్రస్తుతం నాలుగు రోజులుగా ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో సెప్టెంబర్‌లోనూ వర్షపాతం లోటు ఉండే అవకాశం ఉందని వాతావరణ హెచ్చరికలు ఉన్నాయని పోచారం పేర్కొన్నారు. అందువల్ల అందుబాటులో ఉన్న నీటిని రైతులు జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు.పై ఆయకట్టు రైతులు అధికంగా నీటిని వినియోగిస్తే కింది ఆయకట్టు రైతులకు నీరు అందక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. కాలువల్లో అధిక క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి వస్తే నిజాంసాగర్ నీటి నిల్వలు త్వరగా తగ్గిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. పై, కింది ఆయకట్టు రైతులు పరస్పరం సహకరించుకుంటూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.బాన్సువాడ, జుక్కల్, బోధన్ నియోజకవర్గాలతో పాటు నిజాంసాగర్ నీటిపై ఆధారపడిన ఆయకట్టు ప్రాంతాల రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పోచారం తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులు--రైతులు సమన్వయంతో పనిచేస్తే వానాకాలం పంటలను కాపాడుకోవచ్చని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి, కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై ఛార్జ్ షీట్ విడుదల చేసిన కేటీఆర్







వెయ్యి రోజుల పాలనలో నాలుగున్నర లక్షల కోట్ల అప్పులు చేశారని, ఒక ఇటుక పెట్టలేదని, ఒక చెరువు కట్టలేదని, ఒక చెక్ డ్యాం కట్టలేదని కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కటింగులు తప్ప వీళ్లు చేసిందేమీ లేదన్నారు. కేసీఆర్ చెప్పినట్టే.. మళ్లీ యూరియా కోసం చెప్పుల లైన్లు వచ్చాయని, లగచర్లలో హీర్యానాయక్ అనే రైతును సంకెళ్లు వేసి జైల్లో పెట్టారన్నారు. రైతన్నలు గుండె పగిలి వరిధాన్యాల కుప్పల మీదనే చనిపోయారని, తడిసిన ధాన్యంతో రైతన్నలు కన్నీళ్లు పెట్టుకున్నారన్నారు. భారతదేశంలోనే అన్నపూర్ణగా నిలిచిన తెలంగాణ మనదని, దేశానికే అన్నం పెట్టే స్థాయికి కేసీఆర్ నాయకత్వంలో ఎదిగిందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కాకెత్తుకుపోయిందని, లక్ష కోట్లు అని లక్ష పోట్లు పొడిచిండన్నారు. బీసీ కార్పొరేషన్‌కు ఇచ్చింది రూ.74 కోట్లు మాత్రమేనని, ఎంబీసీ కార్పొరేషన్‌కు ఇచ్చింది రూ.99 లక్షలు మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సురభి వాణీదేవి, ఎల్ రమణ,మాజీ ఎంపీలు మాలోత్ కవిత, కేఆర్. సురేష్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

. . . బాల్కొండలో 420?అడుగుల భారీ ఫ్లెక్సీతో నిరసన ర్యాలీ, మానవహారం, ధర్నా

ఎన్నికల సమయంలో ప్రజలకు 6 గ్యారెంటీలు??వివిధ డిక్లరేషన్ల పేరుతో 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 1,000 రోజుల్లో ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను నిలువునా వంచించిందని మాజీ మంత్రి,?బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదని??ఇది ముమ్మాటికీ 1,000 అబద్ధాల "దగాపాలన" అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రాష్ట్రవ్యాప్త ఆందోళనల్లో భాగంగా బాల్కొండ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ, 420 హామీల వైఫల్యాలను సూచిస్తూ రూపొందించిన 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో మానవహారం, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ వర్గాలకు పడ్డ బకాయిలను లెక్కలతో సహా ఆధారాలతో ప్రజల ముందుంచారు. ఎన్నికల సమయంలో డిసెంబర్ 9న ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 6 గ్యారెంటీ కార్డులపై తొలి సంతకం చేసి??మొదటి నెలలో లేదా 100 రోజుల్లోనే అన్ని పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని రేవంత్ రెడ్డి స్వయంగా ప్రసంగించారని గుర్తుచేశారు. అలాగే ప్రచార సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గ్యారెంటీ కార్డులను ప్రజల ఇళ్లకు స్వయంగా పంపిణీ చేస్తూ??ఈ కార్డులను భద్రంగా దాచుకుంటే అధికారం రాగానే అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలను వేదికపై ఎల్ఈడీ స్క్రీన్‌లలో ప్రదర్శించి కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని ఎమ్మెల్యే బట్టబయలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

. . . ఆర్మూర్ లో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో . . . .

రేవంత్ పాలన అట్టర్ ఫ్లాఫ్ కాగా కాంగ్రెస్ గ్రాఫ్ పూర్తిగా అడుగంటి పోయిందని బీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలను ఎండ గడుతూ బుధవారం ఆర్మూర్ పట్టణంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇది ప్రజాపాలన కాదు పిచ్చి తుగ్లక్ పాలనగా అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన అంతా డంబాచారం .. గోబెల్స్ ప్రచారం అని ఆయన కొట్టిపారేశారు.అప్పులు, తప్పులు చేయడం తప్ప, కాంగ్రెస్ పాలనలో ఏమున్నది గర్వకారణమన్నారు.కాంగ్రెస్ కు అధికారం తెలంగాణకు మళ్లీ అంధకారం అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో ఒక్క హామీ అయినా అమలు జరిగిందా అని ఆయన నిలదీశారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా దగా చేశారని, ఆరు గ్యారెంటీలు, 420 హామీలను బొంద పెట్టారని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ పొలిటిక్స్ చేయడంలో రేవంత్ రెడ్డి ఆరితేరారని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

. . . బాన్సువాడలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం బాన్సువాడ పట్టణంలో అంబేద్కర్ చెరుస్తా వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు.రైతులకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతు భరోసా, రుణమాఫీ విషయంలో అనేక మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం??నిరుద్యోగులకు భృతి వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని??ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

. . . నిజామాబాద్ అర్బన్ లో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా ఆధ్వర్యంలో

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ప్రజల జీవితాలు ఛిద్రమయ్యాయని, ఎన్నికల హామీలను గాలికొదిలేసి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజలను నిలువునా మోసం చేసిందని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు 1000 రోజులైనా అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో కొత్తగా ఏర్పడిన ఏ ప్రభుత్వానికైనా పనిచేసేందుకు కొంత సమయం ఇవ్వాలనే సదుద్దేశంతో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఇన్నాళ్లూ వేచి చూశారని గుర్తుచేశారు. అయినప్పటికీ ప్రజలను నిరంతరం మోసం చేస్తుండటంతో ఇక చూస్తూ ఊరుకోబోమని, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని కేసీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారని తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇస్తామని ఎగనామం పెట్టిన సంక్షేమ పథకాలు,లబ్ధిదారులకు రావాల్సిన డబ్బుల వివరాలను బాకీ కార్డుల?రూపంలో రూపొందించారు. నిజామాబాద్ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సిర్ప రాజు ఆధ్వర్యంలో 26వ డివిజన్ పరిధిలోని కోటగల్లి ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి ఈ బాకీ కార్డులను



పంపిణీ చేసి,?కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించారు.

. . . జుక్కల్ నియోజకవర్గానికి రూ.6 కోట్ల బకాయి..

ఎన్నికలకు ముందు ప్రజలకు మాయమాటలు చెప్పి, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే విమర్శించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం జుక్కల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద నియోజకవర్గ స్థాయి సమరభేరి, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంత్ షిండే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, వివిధ కులాలకు సంబంధించిన 13 డిక్లరేషన్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం,?తులం బంగారం,రైతుబీమా, నిరుద్యోగ భృతి, దళితబంధు,రుణమాఫీ తదితర హామీల అమలు ఊసే లేకుండా పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

దద్దరిల్లిన కామారెడ్డి . . . 420 దొంగ హామీలపై విరుచుకుపడ్డ బీఆర్ఎస్ శ్రేణులు

కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల మోసపూరిత పాలనకు నిరసనగా కామారెడ్డిలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించారు. కామారెడ్డి మున్సిపల్ ధర్నా చౌక్ వద్ద బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు??కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను ఎండగడుతూ 420 అడుగుల భారీ ఫ్లెక్స్‌ను ప్రదర్శించారు. అనంతరం గంప గోవర్ధన్ గారి ఆధ్వర్యంలో ప్రజలకు ?బాకీ కార్డులు??పంపిణీ చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం కామారెడ్డిలో హాట్‌టాపిక్‌గా మారింది.







